తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

మంగళవారం, ఫిబ్రవరి 24, 2026 | సంపుటి-2 సంచిక-66 పేజీలు-10


## సిరి కథనం నిజమైంది

2

**పాలన ఒకచోట...ప్రమాణస్వీకారం మరోచోట..!**

- గుదిబండగా గుమ్మడిదల మున్సిపాలిటీ
- మున్సిపాలిటీలో స్థలం లేక ఎంపీడీవో కార్యాలయంలో పదవి బాధ్యతలు
- నూతన భవన నిర్మాణానికి త్వరలో నిధులు కేటాయింపు







## ట్రైల్ల కంపెనీ వద్దే వద్దు..!

- కామారం గ్రామస్తుల ఆందోళన
- సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో కలెక్టర్కు ఫిర్యాదు



2





2

# ప్రాణాలు రక్షించలేని అంబులెన్స్ ఎందుకు?



- కౌన్సిలర్లు చొరవ చూపితే ప్రజలకు ప్రాణ బిక్ష
- సంవత్సర కాలంగా నిరుపయోగం
- దుమ్ము ధూళితో కనిపిస్తున్న వైనం
- వినియోగంలోకి తెచ్చి ప్రాణాలు కాపాడండి



నిమిషం ఆలస్యమైనా ప్రాణం పోయేది త్వరగా తీసుకురావడం మూలాన మనిషి ప్రాణంతో బయటపడినారు అన్న మాట సత్యం అదే అందరిని కాపాడే సంజీవని (అంబులెన్స్). గుమ్మడిదలలో అంబులెన్స్ సంవత్సర కాలంగా వృధా ఉంటే ఎలా అని మున్సిపాలిటీ ప్రజలకు ఎదురవుతున్న ప్రశ్న. అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రజల అవగాహన లేకపోవడం అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. సంవత్సర కాలంగా మున్సిపల్ కార్యాలయం ముందు ప్రధాన రహదారి పక్కన అంబులెన్స్ నిరుపయోగంగా ఉండి దుమ్ము ధూళితో ఎందుకు పనికిరాని సంజీవినిగా మారింది అదే అంబులెన్స్.. పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ పక్కన అంబులెన్స్ ఉన్న విషయాన్ని అధికారులు మర్చిపోయారు. వినియోగంలో లేకపోవడం మూలాన వృధాగా మారింది. ఎంతోమంది ప్రాణాలను కాపాడే ఈ అంబులెన్స్ ఎందుకు పనికి రాకుండా పోయింది. నూతన పాలకవర్గం లేకపోవడం మూలాన సంవత్సర కాలంగా మున్సిపాలిటీలో ఉన్న సమస్యలన్నీ ఎక్కడికి అక్కడే పరిష్కారం కాకుండా వృధాగా ఉండిపోయాయి. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకుంటున్న చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు వార్డులలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కార మార్గం చూపాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. అందులో భాగంగా అన్ని వార్డులకు ఉపయోగపడే ఈ అంబులెన్స్ ను వినియోగంలోకి ఎంత త్వరగా తీసుకొస్తే అంత మంచిది అని వార్డు ప్రజలు కోరుతున్నారు.

– గుమ్మడిదల, (సిరి న్యూస్)

## కోతులు.. బాబోయ్ కోతులు


- పట్టణంలో విపరీతంగా కోతులు
- కోతుల బెడదను అరికట్టడం లేదా!
- రోజురోజుకు పెరుగుతున్న కోతుల గుంపు
- భయంతో కాలనీ వాసులు

3






3




## నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల మూసివేత !

- నర్సాపూర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల తీరు
- సిబ్బంది తీరుపై సర్వత్రా విమర్శలు

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలి

- జిల్లా వ్యాప్తంగా 28 కేంద్రాలు సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వివరాలు 4లో




# ప్రాణాలు రక్షించలేని అంబులెన్స్ ఎందుకు?

- కౌన్సిలర్లు చొరవ చూపితే ప్రజలకు ప్రాణ బిక్ష
- సంవత్సర కాలంగా నిరుపయోగం
- దుమ్ము ధూళితో కనిపిస్తున్న వైనం
- వినియోగంలోకి తెచ్చి ప్రాణాలు కాపాడండి

**గుమ్మిదల, ఫ్రబవరి 22 (సిరి న్యూస్ ):** నిమిషం ఆలస్యమైనా ప్రాణం పోయేది త్వరగా తీసుకురావడం మూలాన మనిషి ప్రాణంతో బయట పడినారు అన్న మాట సత్యం అదే అందరిని కాపాడే సంజీవని (అంబులెన్స్). గుమ్మడిదలలో అంబులెన్స్ సంవత్సర కాలంగా వృధా ఉంటే ఎలా అని మున్సిపాలిటీ ప్రజలకు ఎదురవుతున్న ప్రశ్న. అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రజల అవగాహన లేకపోవడం అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. సంవత్సర కాలంగా మున్సిపల్ కార్యాలయం ముందు ప్రధాన రహదారి పక్కన అంబులెన్స్ నిరుపయోగంగా ఉండి దుమ్ము ధూళితో ఎందుకు పనికిరాని సంజీవినిగా మారింది అదే అంబులెన్స్.. పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ పక్కన అంబులెన్స్ ఉన్న విషయాన్ని అధికారులు మర్చిపోయారు. వినియోగంలో లేకపోవడం మూలాన వృధాగా మారింది. ఎంతోమంది ప్రాణాలను కాపాడే ఈ అంబులెన్స్ ఎందుకు పనికి రాకుండా పోయింది. నూతన పాలకవర్గం లేకపోవడం మూలాన సంవత్సర కాలంగా మున్సిపాలిటీలో ఉన్న సమస్యలన్నీ ఎక్కడికి అక్కడే పరిష్కారం కాకుండా వృధాగా ఉండిపోయాయి. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకుంటున్న చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు వార్డులలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కార మార్గం చూపాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. అందులో భాగంగా అన్ని వార్డులకు ఉపయోగపడే ఈ అంబులెన్స్ ను వినియోగంలోకి ఎంత త్వరగా తీసుకొస్తే అంత మంచిది అని వార్డు ప్రజలు కోరుతున్నారు.

**అన్నారం టు గుమ్మడిదల**


అన్నారం గ్రామపంచాయతీకి సిఎస్ఆర్ నిధుల ద్వారా మోల్డ్ టెక్ పరిశ్రమ అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు కాపాడేందుకు గ్రామపంచాయతీకి అందజేసింది. అన్నారం గ్రామపంచాయతీ గుమ్మడిదల మున్సిపాలిటీగా మారిన తర్వాత చాలా రోజులు అన్నారం గ్రామంలో నిరుపయోగంగా ఉన్నది. అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో ఉన్నవారిని లేదా గాయపడిన వారిని, ప్రథమ చికిత్స అందిస్తూ వేగంగా ఆసుపత్రికి తరలించడానికి ఉపయోగపడే అంబులెన్స్ ఎందుకు పనికి రాకుండా వృధాగా పోతుంది. ఈ అంబులెన్స్ మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్నప్పటికీ ఎందుకు పనికి రాకుండా పోయింది. ఈ విషయమై మున్సిపాలిటీ అధికారులు విలువైన ప్రాణాలు కాపాడేందుకు వినియోగంలోకి తీసుకురావాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




# టైర్ల కంపెనీ వద్దే వద్దు..!

- కామారం గ్రామస్తుల ఆందోళన
- సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో కలెక్టర్కు ఫిర్యాదు

**రామాయంపేట,ఫిబ్రవరి 23: (సిరి న్యూస్) :**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామంలో వాహనాల టైర్లను కరిగించి ఆయిల్, పౌడర్ తయారు చేసే పరిశ్రమ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతుండటం గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిశ్రమ ఏర్పాటుతో గ్రామంలో తీవ్ర కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కామారం గ్రామ సమీపంలో ఈ కంపెనీ కోసం ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, దీనివల్ల గాలి, నీరు, భూగర్భ జలాలు కలుషితం అయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. పరిశ్రమకు అతి సమీపంలో రెండు చెరువులు ఉండటంతో అవి కలుషితం అవుతాయని, తద్వారా వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. కంపెనీ కోసం భూమిని చదును చేస్తున్నారు. సర్వే నెంబర్ 13 లో 103 లో జోరుగా పనులు సాగుతున్నాయి. పనులను అడ్డగించిన గ్రామస్తులకు నిరాశ ఎదురైంది, కంపెనీ పనులకు అనుమతి ఉందంటూ గ్రామస్తులను దబాయిస్తున్నారన్నారు. టైర్ల కరిగింపు ద్వారా వెలువడే విషవాయువులు గ్రామ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, పంటలు, పశుపక్షాదులు కూడా హానిని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేసి, వెంటనే స్పందించి పరిశ్రమ నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. పర్యావరణ అనుమతులు లేకుండా పరిశ్రమ ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని, గ్రామ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# సిరి కథనం నిజమైంది

- గుదిబండగా గుమ్మడిదల మున్సిపాలిటీ
- మున్సిపాలిటీలో స్థలం లేక ఎంపీడీవో కార్యాలయంలో పదవి బాధ్యతలు
- నూతన భవన నిర్మాణానికి త్వరలో నిధులు కేటాయింపు

## పాలన ఒకచోట... ప్రమాణస్వీకారం మరోచోట..!




**గుమ్మడిదల, ఫిబ్రవరి 23 (సిరిన్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీలో ప్రస్తుత భవనం పరిపాలన అవసరాలకు సరిపోదం లేదని సిరి దినపత్రిక ముందుగానే "గుదిబండగా గుమ్మడిదల మున్సిపాలిటీ" అనే శీర్షికతో ప్రచురించిన విషయం తెలిసిందే. తాజాగా ఆ కథనం నిజమైంది. గుమ్మడిదల గ్రామపంచాయతీకి ఎన్నుకోబడిన 22 మంది వార్డు కౌన్సిలర్ పదవి బాధ్యతల కార్యక్రమం ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపల్ కార్యాలయంలో స్థలం లేకపోవడం మూలాన మండల అభివృద్ధి కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ప్రస్తుతం ఉన్న మున్సిపాలిటీ భవనంలో తగిన స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని మున్సిపల్ కమిషనర్ దశరథ తెలిపారు. కార్యాలయ కార్యకలాపాలు సజావుగా కొనసాగించేందుకు ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కార్యాలయం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కార్యాలయంలోని రికార్డులు భద్రపరచడం కూడా ఇబ్బందికరంగా ఉందని కార్యాలయానికి వచ్చే వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేయవలసిన పరిస్థితి ఎదురవుతుందని ఎమ్మెల్యే దృష్టికి పైగా తీసుకుపోయారు. ప్రస్తుతం మండల అభివృద్ధి కార్యాలయాన్ని మున్సిపల్ కార్యాలయంలో మార్చి మున్సిపల్ కార్యాలయం మండల అభివృద్ధి కార్యాలయంలో మార్చుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే అందరితో చెప్పడం జరిగింది. ఇదిలా ఉండగా మున్సిపాలిటీకి ప్రత్యేక నూతన భవన నిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయించనున్నట్లు సమాచారం. భవనం నిర్మాణం పూర్తయితే పరిపాలనలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోవచ్చని అధికారులు భావిస్తున్నారు.


3

- వసతుల లేమితో కొత్త పాలకవర్గం కొలువు
- చైర్మన్ కు కరువైన చాంబర్
- సమస్యగా మారిన పాలన

గుదిబండగా గుమ్మడిదల మున్సిపాలిటీ!

గుమ్మడిదలలో నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ కార్యాలయం ప్రస్తుతం అరకొర వసతుల మధ్య ఇబ్బందులు ఎదుర్కొంటోంది. గతంలో ఒక్క గుమ్మడిదల గ్రామానికి మాత్రమే ఉపయోగ




# కోతులు.. బాబోయ్ కోతులు

- పట్టణంలో విపరీతంగా కోతులు
- కోతుల బెడదను అరికట్టడం లేరా!
- రోజురోజుకు పెరుగుతున్న కోతుల గుంపు
- భయంతో కాలనీ వాసులు

**నర్సాపూర్ పట్టణంలో కోతుల బెడతతో పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోతుల బెడదతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయని, వాటి దాడులతో ప్రజలు గాయాల కావడమే కాకుండా కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు ఇంటి తలుపులు తీసి ఉన్నాయంటే చాలు ఇంట్లో దూరి సామగ్రి చిందరవందర చేసి చేతికందినవి తీసుకుని పరారవుతున్నాయి.రోడ్డుపై చేతిలో సంచి, కవర్‌తో కనిపిస్తే చాలు మీద పడి కరిచి గాయాలు చేస్తున్నాయి భవనాలపై ఆరబెట్టిన బట్టలను సైతం వదలడం లేదు వాటిని చించి వేయడం బట్టలతో ఆటలాడడం చేస్తున్నాయి**

-నర్సాపూర్, (సిరి న్యూస్)

**పాఠశాలలకు కళాశాలలకు వెళ్లాలంటే భయం**

పాఠశాలకు కళాశాలలకు విద్యార్థులు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లాలంటే భయపడాల్సివస్తుంది వారికి మరొకరు తోడు ఉంటే తప్ప బయటకు వెళ్లలేని పరిస్థితి పెద్దలు చేతిలో కర్ర పట్టుకొని బయటకు వెళుతున్నారు. చిన్నపిల్లలు కాలనీలో ఆటలు ఆడుకోలేని పరిస్థితి పట్టణంలో వారానికి ఒకరు చొప్పున కోతుల బారిన పడుతున్నారు .

పట్టణంలో కోతుల బెడద ఎక్కువగా ఉంది, ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి, వాటి దాడులతో గాయాల పడటమే కాకుండా కొందరు ప్రాణాలు కోల్పోయారు కోతుల వలన గాయపడిన వారు రోజుకు రెండు లేక మూడు కేసులు గవర్నమెంట్ ఆసుపత్రులలో నమోదు అవుతున్నాయి

**ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు**

పట్టణంలో కోతుల బెడద ఎక్కువైందని, ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయని, కోతులు కరవడానికి మీదకు రావడంతో భయంతో పడి గాయాలు కావడం వాటి దాడులతో గాయాల పడటమే కాకుండా కొందరు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.

గత కాలంలో నర్సాపూర్ పురపాలక సాధారణ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు కోతుల బెడద ఉందని ఆవేదన వ్యక్తం చేశారు పట్టణంలో ప్రధానంగా కోతుల సమస్యపై చర్చ జరపాలని పట్టుబట్టారు. సమస్య తీవ్రతను గుర్తించి వాటి బారినుంచి ప్రజల్ని కాపాడాలని కోరారు. కోతులను పట్టడానికి సమావేశంలో తీర్మానం చేయాలని డిమాండ్ కూడా చేశారు కోతుల సమస్య ఎంత ఉందో అర్థం అవుతుంది నూతన పురపాలకవర్గం కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకొని వాటి నుండి నర్సాపూర్ పట్టణ ప్రజలను రక్షించాలని కోరుకుంటున్నారు

**భవనాలకు సోలార్ వలయం**

కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో భవనాలకు కొందరు సోలార్ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేసుకుంటున్నారు దీనికి 50 వేల నుండి లక్ష రూపాయలు వరకు అదనంగా ఖర్చు చేసుకోవాల్సి వస్తుందని నర్సాపూర్ లో అద్దెకు ఉండాలంటే కూడా ఆలోచించాల్సి వస్తుంది భవనాలకు ఫెన్సింగ్ ఉంటేనే అద్దెకు వస్తున్నారు దీనితో యజమానులకు అధిక భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**చిరు వ్యాపారస్తులు**

పట్టణంలో జాతీయ రహదారిపై పండ్లు కూరగాయలు ఇతర వస్తువులు అమ్ముకుంటున్న చిరు వ్యాపారస్తులు కోతులతో వ్యాపారం సరిగ్గా చేసుకోలేని పరిస్థితి ఉంది కొద్దిసేపు పక్కకు వెళ్లిన ఏ క్షణంలో వచ్చి కోతులు పండ్లను కూరగాయలు ఎత్తుకొని వెళ్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని కోతుల బెడద తగ్గించాలని పట్టణవాసులు కోరుచున్నారు


**శ్రీరామ్ చరణ్ రెడ్డి మున్సిపల్ కమిషనర్**

నర్సాపూర్ పట్టణంలో కోతులు బెడద ఉన్నది వాస్తవమే మా దృష్టిలో కూడా ఉన్నది అడవులకు దగ్గరగా పట్టణం ఉన్నందున కోతులు ఎక్కువగా వస్తున్నాయి వాటికి ఆహారం అడవులలో కంటే పట్టణంలో నివాస ప్రాంతాలలో ఎక్కువగా లభించడంతో పట్టణంను వదిలి వెళ్లలేక పోతున్నాయి వాటికి ఎలాంటి హాని చేయకుండా పట్టుకొని అడవిలో వదిలివేయటకు నిర్ణయం తీసుకుంటాము అని అన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల మూసివేత !

- నర్సాపూర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల తీరు
- సిబ్బంది తీరుపై సర్వత్రా విమర్శలు

**నర్సాపూర్, ఫిబ్రవరి 23 (సిరి న్యూస్) :** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు పాఠశాలలను భ్రష్టు పాటిస్తున్నారు. దీంతో విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గత మూడు రోజులుగా నిబంధనలకు విరుద్ధంగా మధ్యాహ్నం వరకు మాత్రమే కొనసాగిస్తున్నారు. మధ్యాహ్నం వరకే నడపడం వల్ల విద్యార్థులు రోడ్లపై తిరుగుతూ ఇష్టనుసారంగా వ్యవహారిస్తున్నారు. పదవ తరగతి పరీక్షలు దగ్గరలో ఉన్నప్పటికీ వారిని పట్టించుకోకుండా ఒంటిపూట బడినే నడిపించడం జరుగుతుంది. రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కేవలం ఉర్దూ మీడియం పిల్లలను మాత్రమే వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఈ పాఠశాలలో తెలుగు మీడియం విద్యార్థులను గత మూడు రోజులుగా నిబంధనలకు విరుద్ధంగామధ్యాహ్నం నుంచే పంపిస్తున్నారు. కావున సంబంధిత బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలి విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై డీఈఓ విజయను, పాఠశాల హెడ్మాస్టర్ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.




THROUGH E-Mail

PROCEEDINGS OF THE DIRECTOR, SCHOOL EDUCATION
TELANGANA:: HYDERABAD.
Present: Dr. E. Naveen Nicolas., I.A.S.,

Rc.No.70/UMC/2024 Dt:14 .02.2026.

Sub: School Education - Change of School Timings from 08.00 AM to 1.30 PM during the Holy month Ramadan - 2026 to the Urdu Medium Govt., Aided Schools and DIET colleges in the state - Certain Instructions - Issued – Reg.

Read: 1.Lr.No.18/SUTA/2026,dt: 07.01.2026 from State President, State Urdu Teachers Association Telangana State (SUTA).
2.Lr.No.11/UTA-TS/26, dt: 22.01.2026 from State President, Telangana Urdu Teacher's Association, (UTA-TS) Hyderabad.
3.Lr.No.012/26, dt: 13.01.2026 from State President, Telangana State Primary Teacher's Association, Hyderabad.
4.Lr.No.STUTS/08/2026,dt:23.01.2026 from State President, State Teachers Union Telangana State (STUTS), Hyderabad.

<<<$>>>

Both the RJDs of Hyderabad and Warangal, all the District Educational Officers, and the Principals DIETs in the state are hereby informed that, change the school timings from 08.00 AM to 1.30 PM during the holy month of RAMADAN which is commencing from **19.02.2026 to 20.03.2026 (both days inclusive)** and they are instructed to implement the above timings during the Ramadan Month in all Urdu Medium schools, Urdu medium sections of parallel medium schools and Urdu Medium sections of DIETs in the state.

Therefore, the RJDSE, Hyderabad & Warangal, all the DEOs in the state shall instruct the concerned school Headmasters/Principals to compensate the loss of working hours due to change of timings by working one extra day in case of Upper primary schools and secondary schools in case of Primary schools, they should work extra half an hour on two working days, as was done last year.

Sd/- Dr. E. Naveen Nicolas
Director, School Education

To,
To the Regional Joint Director of School Education Hyderabad & Warangal.
All the District Educational Officers in the State.
All the Principals of DIETs in the State.
Copy to the State Urdu Teachers Association Telangana State (SUTA) Hyderabad.
Copy to the Telangana Urdu Teacher's Association, (UTA-TS) Hyderabad.
Copy to the State Teachers Union Telangana State (STUTS), Hyderabad.
Copy to the State Primary Teacher's Association, Hyderabad.

//True Copy Attested//

for Director, School Education

# మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి హోదా



- ఉన్నత విద్యాశాఖ, ఉస్మానియా యూనివర్సిటీ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే
- విద్యార్థులకు నాణ్యత బోధన అందించడమే లక్ష్యం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్
- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన ప్రిన్సిపల్, సిబ్బంది

**మెదక్ ప్రతినిధి,ఫిబ్రవరి23(సిరి న్యూస్)** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్‌కు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్వయంప్రతిపత్తి హోదాను మంజూరు చేయాలన్న ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ విజ్ఞప్తి మేరకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఉన్నత విద్యశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సమర్పించిన ప్రతిపాదనను పరిశీలించిన యూజీసీ స్టాండింగ్ కమిటీ సిఫార్సుల యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ వారి నుండి సోమవారం ఉదయం కళాశాలకు సమాచారం అందించారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. యూజీసీ 30-01-2026న జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఆమోదించి, 2026-27 విద్యాసంవత్సరం నుండి 2030-31 వరకు ఐదు సంవత్సరాలపాటు స్వయంప్రతిపత్తి హోదా కల్పించినట్లు ప్రిన్సిపల్ వివరించారు. ఈ హోదా ద్వారా కళాశాలకు విద్యా ప్రణాళికలు రూపొందించుకోవడం, పాఠ్యాంశాల్లో నూతన మార్పులు చేయడం, నైపుణ్యాధారిత కోర్సులను ప్రవేశపెట్టడం, పరీక్షా విధానాల్లో సంస్కరణలు చేపట్టడం వంటి అనేక విద్యా స్వేచ్ఛలు లభిస్తాయని తెలిపారు. స్వయంప్రతిపత్తి హోదా కళాశాల విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థుల ఉపాధి అవకాశాల పెంపుకు, పరిశోధనాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. నూతన విద్యా విధానం (ఎన్ఈపి 2020) అమలుకు కూడా ఇది బలమైన పునాది అవుతుందని చెప్పారు. ఈ విజయానికి సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ కు అధ్యాపక బృందం, సిబ్బంది, పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కళాశాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అందరి సహకారం కొనసాగించాలని ప్రిన్సిపల్ కోరారు.

# మాజీ ఎంపీపీ భర్త చిందం రవీందర్ కన్నుమూత



రవీందర్

**నార్సింగి, ఫిబ్రవరి 23 (సిరి న్యూస్) :** మాజీ ఎంపీపీ చిందం సబిత భర్త చిందం రవీందర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారు. మాజీ ఎంపీపీ సబిత తన పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయంలో రవీందర్ ఆమెకు వెన్నంటి ఉండి, పాలనా పరమైన ఒడిదుడుకులను ఎదురు కునేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. సోమవారం మధ్యాహ్నం రవీందర్ స్వగ్రామం వల్లూరు లో జరిగిన అంత్యక్రియలకు అఖిల పక్ష రాజకీయ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ మృదు స్వభావంతో పాటు గొప్ప నాయకత్వ లక్షణాలు, దయా గుణం, సహాయ గుణం కలిగిన వ్యక్తిగా పేరుగాంచారని కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే వ్యక్తి అని, రవీందర్ మృతి బాధాకరమని నాయకులు తెలిపారు. మాజీ జడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి సహా అఖిల పక్ష నాయకులు సబిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ, రవీందర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రవీందర్ అంత్యక్రియల లో వివిధ పార్టీల అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలి

- జిల్లా వ్యాప్తంగా 28 కేంద్రాలు సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ఫిబ్రవరి 23(సిరిన్యూస్)** ఈ నెల 25 నుంచే జరగబోయే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.ఈనెల 25 వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని,ఈ సం: ఇంటర్ మొదటి సంవత్సరం లో 6309, రెండవ సం; 6025 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 28 కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డు నుంచి పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఏలాంటి పేపర్ లీకేజీ లేకుండా, విద్యార్థులు కింద కూర్చొని పరీక్షలు రాయకుండా, మాల్ ప్రాక్టీస్కు అవకాశం లేకుండా, పరీక్ష అనంతరం పరీక్ష పేపర్లను పోలీస్ ఎస్కార్ట్ వాహనంతో జాగ్రత్తగా పోస్టల్ డిపార్ట్మెంట్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాల్ టికెట్ల మీద క్యూఆర్ కోడ్ ఉపయోగించుకుని పరీక్షా కేంద్రాల అడ్రస్ ను సునాయాసంగా తెలుసుకోవచ్చు అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ప్రతి హాలులో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, గోడ గడియారం తప్పనిసరిగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, మెడికల్ కిట్టు, అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలనీ సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు



లేకుండా నిర్వహించాలని తెలిపారు. టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, ఇంటర్ విద్యాధికారి మాధవి, ఇంటర్ పరీక్షల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పరిహారం పెంచాలి



**రామాయంపేట, ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** ddభూముల విలువల ఆధారంగా తమకు నష్ట పరిహారం పెంచాలని డిమాండ్ చేస్తూ, బైపాస్ రోడ్డు భాధితులు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఇప్పటికే బాధితులు నష్టపరిహారం విషయంలో భూముల సేకరణను అడ్డుకున్నారు. రామయంపేట - సిద్దిపేట(765 డీజీ) నూతన బైపాస్ సేకరణ లో భాగంగా 33 .16 ఎకరాల భూముల సర్వే జరిగింది.సుమారు 67 మంది భూ నిర్వాసితులకు ఇటీవల తహసిల్దార్ రజనీ కుమారి నోటీసులను పంపించారు. రెవెన్యూ శాఖ సీరియస్ తీసుకొని ఎలాగైనా బైపాస్ పనులు ఆగకుండా ఎప్పటికప్పుడు సమావేశాలు జరుపుతున్నారు. ఇదిలా ఉంటే నిర్వాసితులు మాత్రం రెవెన్యూ శాఖ ఇచ్చే పరిహారం మాకు ఎంత మాత్రం సరిపోదంటూ ముందుకేస్తున్నారు. ఈ విషయమై తాసిల్కు ఫిర్యాదులు ఇవ్వటమే గాక.. మంగళవారం జిల్లా కలెక్టరేట్కు తరలివెళ్లి తమ సమస్యను విన్నవిస్తామని బాధితులు మీడియా ఎదుట తెలిపారు.తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, దోమకొండ రాములు,హెచ్.పి నాగరాజు,మోత్కు అశోక్, పటేరి రాము, డిబిఆర్ శంకరయ్య బాధితులు ఉన్నారు.

# వరి పంటలో జాగ్రత్తల గురించి అవగాహన




**కొల్చారం, ఫిబ్రవరి 23, (సిరి న్యూస్)**రంగంపేట్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది.రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఏరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాధికారి గారు మాట్లాడుతూ సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌడిపల్లి డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ పుణ్యవతి , మండల వ్యవసాయ అధికారి శ్వేత , ఏ ఈ ఓ లు రోజా, అంబికా మరియు రైతులు పాల్గొన్నారు.

# పుట్టి రాజు, పుట్టి అక్షయ్ కుటుంబాలను పరామర్శించిన మైనంపల్లి

**రామాయంపేట, ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** ముదిరాజ్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు , కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్టి రాజు, ఆయన సోదరుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అయిన పుట్టి అక్షయ్ కుమార్ లను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించారు. పుట్టి రాజు తల్లి సావిత్రమ్మ దశదినకర్మ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు సోమవారం మధ్యాహ్నం ఆయన ఇంటికి వెళ్లారు.ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన సావిత్రమ్మకు ఆయన నివాళులు అర్పించారు. సావిత్రమ్మ కుమారులైన టువంటి కాంగ్రెస్ నాయకులు అక్షయ్ రాజుకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు గుప్తా. దేవుని రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, పోచమ్మల గణేష్ , మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి . ఝాన్సీ లింగాపూర్ సర్పంచ్ మానే గల రామకృష్ణయ్య , ఎమ్మెల్యే పిఎస్ రాజాకిషన్ , పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




■ నిజాంపేట మండల కేంద్రంలో ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ

**నిజాంపేట ఫిబ్రవరి 23 సిరి న్యూస్.** ప్రజల దూర భారాన్ని,ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని,ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం పలు గ్రామాల నుంచి వచ్చిన వివిధ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించినట్లు, భూమి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కోర్టు మరియు పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి వారం రోజుల్లో వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు పట్టాలని సూచించారు.నేటి ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అర్జీలు అధికంగా ఉన్నందువల్ల వాటిని పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు.ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం కొరకు రిజిస్ట్రేషన్ చేసిన భూమిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీ వోరాజిరెడ్డి,మండల స్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరిగుంతం గ్రామంలో మహిళా సమైక్య భవనం భూమి పూజ



**కొల్చారం, ఫిబ్రవరి 23(, సిరి న్యూస్)** ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామ సర్పంచ్ పుట్లగల్ల మోహన్ ఉప సర్పంచ్ బాంచ వీరేశంలు అన్నారు. ఎన్నారై జిఎస్ నిధుల ద్వారా మహిళా సమైక్య భవనం నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మంజూరు అయినవి అని తెలిపారు. మహిళ సమాఖ్య భవన నిర్మాణం కోసం సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ ఉప సర్పంచ్ బాంచ వీరేశం వార్డు సభ్యులు గ్రామ పెద్దలు భూమి పూజ చేసి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ అక్కం గారి శ్రీధర్ గౌడ్, ఎండి సాజిత్ ఖాన్, సిసి చోటే మియా, మహిళ సమైక్య అధ్యక్షురాలు తిమ్మగళ్ల జ్యోతి, మాజీ అధ్యక్షురాలు కమ్మరి జ్ఞానేశ్వరి, వివోఏ లు గ్రామస్తులు పాల్గొన్నారు

# నేను సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు

**మనోహరాబాద్, ఫిబ్రవరి 23. సిరి న్యూస్.** మండల కేంద్ర మైన మనోహరా బాద్, మండలంలో ని కూచారం రైతు వేదికలలో నేడు సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారిని స్రవంతి తెలిపారు. కె వి కె యూనివర్సిటీ శాస్త్రవేత్తలు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తారని ఆమె తెలిపారు. ఈ సదస్సుకు మండలంలోని రైతులు సకాలంలో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ఆమె కోరారు. అలాగే ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం కూడా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నిషేధిత హెచ్ టి పత్తి సాగుపై అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు.

# ఓటమి గెలుపుకు నాంది

**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి23(సిరి న్యూస్)** మెదక్ జిల్లా కేంద్రంలోని ఔట్ డోర్ స్టేడియం, వెస్లీ క్రీడా మైదానాలలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న సెకండ్ ఎడిషన్ సీఎం కప్ 2025 సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. సోమవారం రోజున సాయంత్రం ఔట్ డోర్ స్టేడియం, మెదక్ లో రాష్ట్ర స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి సాఫ్ట్బాల్ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం. నగేష్ జిల్లా విద్యాధికారి విజయ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జిల్లా యువజన, క్రిడల అధికారి రమేష్ గంగాల వ్యవహరించారు. ముఖ్య అతిథి మెంచు నగేష్ మాట్లాడుతూ గెలుపు

ఓటములు సమానమని ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరింత పట్టుదలతో కష్టపడి క్రీడలలో రాణించేలా కృషి చేయాలని అన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. నాలుగు రోజులపాటు విజయవంతంగా రాష్ట్రస్థాయి క్రీడలను నిర్వహించిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రమేష్ గంగాలను అభినందించారు.రాష్ట్రస్థాయి క్రీడలు ఈనెల 20 నుండి 23 వరకు జరిగాయి. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం సుమారు 6 గంటల వరకు క్రీడలను నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి సుమారుగా 700 మంది క్రీడాకారులు 30 మంది కోచ్,




మేనేజర్లు, 70 మంది వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొనడం జరిగింది. నాలుగు రోజులపాటు కొనసాగిన సాఫ్ట్బాల్ రాష్ట్ర స్థాయి క్రీడలలో పురుషుల విభాగంలో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానం, హైదరాబాద్ జిల్లా ద్వితీయ స్థానం, జయశంకర్ భూపాలపల్లి తృతీయ స్థానం, మహిళల విభాగంలో నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానం, సిద్దిపేట జిల్లా ద్వితీయ స్థానం, మహబూబ్ నగర్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచి బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ శోభన్ బాబు, సాఫ్ట్బాల్ ఇండియా కోచ్ కృష్ణ, అంతర్జాతీయ క్రీడాకారుడు అభిషేక్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, మెదక్ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, దేవేందర్ రెడ్డి, చంద్రమోహన్, అశోక్, ప్రభాకర్, మనోహర్, రమేష్, శంకర్, సత్యం, శ్యాం, రవి, సుజాత కుమారి, పద్మ, లతీఫా, కళ్యాణి, విజయకృష్ణ, ప్రతాప్ సింగ్, శ్రీధర్ రెడ్డి, డివైఎస్ఓ. కార్యాలయ సిబ్బంది రాజు,మనీషా, సాయిబాబా, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బేటి జన్మ దినోత్సవ వేడుకలు




**వెల్దుర్తి ఫిబ్రవరి 23( సిరి న్యూస్ ):** దేశ ప్రధానమంత్రి మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భేటీ బచావో బేటి పడావో అనే నినాదం లో భాగంగా ఐసిడిఎస్ రామయంపేట్ ప్రాజెక్టు ఆధ్వ ర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి, అధ్యక్షతన వెల్దుర్తి మండ ల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం బేబీ జన్మదినోత్సవ వేడుకలను అంగన్వాడి టీచర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి మాట్లాడారు గర్భంలోనే ఆడపిల్ల అని తెలిసిన వెంటనే బ్రూన హత్యలు చెయ్యవద్దని ప్రధానమంత్రి మోడీ, సంకల్పంతో పుట్టిన పిల్లలకు ఆడంబరంగా వైభవ్వేతంగా, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులకు బెంగ పడకుండా అంగన్వాడి కేంద్రాల్లో ఇలాంటి సంబరాలు జరుపుతుంటే మరికొంతమంది సంతోషంతో ఆడపిల్లలకు జన్మనివ్వడానికి సంతోషిస్తారని అన్నారు. ఇకమీదట ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి ఆడబిడ్డకు జన్మదిన మహోత్సవాలను నిర్వహించాలన్నారు. అంగన్వాడి టీచర్లు దేవలత, సావిత్రి, గౌసియా, మంగేశ్వరి, లక్ష్మి, దుర్గ,నాగమణి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# ఓటమి గెలుపుకు నాంది

- మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్
- ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడోత్సవాలు

**మెదక్ ఫిబ్రవరి 23(సిరిన్యూస్)** మెదక్ జిల్లా కేంద్రంలోని అవుట్డోర్ స్టేడియం,వెస్లీ క్రీడా మైదానాలలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న సెకండ్ ఎడిషన్ సీఎం కప్ 2025 సాఫ్ట్బాల్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. సోమవారం మెదక్ ఔట్డోర్ స్టేడియం లో రాష్ట్ర స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి సాఫ్ట్బాల్ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం నగేష్,జిల్లా విద్యాధికారి విజయ గార్లు ముఖ్య అతిధులుగా విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రమేష్ గంగాల జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వ్యవహరించారు. ముఖ్య అతిథి నగేష్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానమని ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరింత పట్టుదలతో కష్టపడి క్రీడలలో రాణించేలా కృషి చేయాలని అన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. నాలుగు రోజులపాటు విజయవంతంగా రాష్ట్రస్థాయి క్రీడలను నిర్వహించిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రమేష్ గంగాలను అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడలు ఈనెల 20 నుండి 23 వరకు జరిగాయి. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం సుమారు 6 గంటల వరకు క్రీడలను నిర్వహించడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి సుమారుగా 700 మంది క్రీడాకారులు, 30 మంది కోచ్, మేనేజర్లు, 70 మంది వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొన్నారు. నాలుగు రోజులపాటు కొనసాగిన సాఫ్ట్బాల్ రాష్ట్ర స్థాయి క్రీడలలో పురుషుల విభాగంలో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానం, హైదరాబాద్ జిల్లా ద్వితీయ స్థానం, జయశంకర్ భూపాలపల్లి తృతీయ స్థానం, మహిళల విభాగంలో నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానం, సిద్దిపేట జిల్లా ద్వితీయ స్థానం, మహబూబ్నగర్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచి బహుమతులను అందుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ శోభన్ బాబు, సాఫ్ట్బాల్ ఇండియా కోచ్ కృష్ణ, అంతర్జాతీయ క్రీడాకారుడు అభిషేక్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు,మెదక్ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, దేవేందర్ రెడ్డి, చంద్రమోహన్, అశోక్, ప్రభాకర్, మనోహర్, రమేష్, శంకర్, సత్యం, శ్యాం, రవి, సుజాత కుమారి, పద్మ, లతీఫా, కళ్యాణి, విజయకృష్ణ, ప్రతాప్ సింగ్, శ్రీధర్ రెడ్డి, డి.వై.ఎస్.ఓ. కార్యాలయ సిబ్బంది రాజు,మనీషా, సాయిబాబా, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ త్రిశక్తి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



**గజ్వేల్ ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్లోని ప్రజ్ఞాపూర్లో శ్రీ మహంకాళి, శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ నల్ల పోచమ్మ త్రిశక్తి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాటు జయరాములు, ఆలయ అధ్యక్షులు కదుల్ల ఎల్లేష్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని పేర్కొన్నారు. తేదీ: 24 ఫిబ్రవరి 2026 (మంగళవారం) ఉదయం 8 గంటల నుండి గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాదన, రక్షాబంధనం, మండప స్థాపన, కలశ స్థాపన, అమ్మవారి మూల విగ్రహాలకు విశేష పంచామృత అభిషేకం, అగ్ని ప్రతిష్ఠ, స్థాపిత దేవత హవనం, శివపార్వతుల కళ్యాణం, గణపతి సహిత స్థాపిత దేవామూర్తుల పూజ, శ్రీ సూక్త, దుర్గా సూక్త సహిత అమ్మవారి మూలమంత్ర హవనం, గోపూజ, బలి ప్రధానం, పూర్ణాహుతి, కలశోద్వాసనతో పాటు ఆశీర్వచనం జరుగుతుందని తెలిపారు. అలాగే తేదీ: 25 ఫిబ్రవరి 2026 (బుధవారం): రోజు శ్రీ పోచమ్మ అమ్మవారికి బోనాల సమర్పణ. తేదీ: 26 ఫిబ్రవరి 2026 (గురువారం) రోజు శ్రీ మహంకాళమ్మ, శ్రీ పెద్దమ్మ, శ్రీ నల్ల పోచమ్మ అమ్మవార్లకు బోనాల సమర్పణ కార్యక్రమం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాలు జరిగే అన్ని రోజులలో భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని, కన్నుల పండువగా జరగనున్న ఈ మహాకార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అలాగే ఈ దైవ కార్యానికి తను, మన, ధన, వస్తు రూపేణా సహకరించి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ఏళ్ల వెంకటేశం, కుమార్, కోశాధికారి నరేష్, కార్యవర్గ సభ్యులు రమేష్, కుమార్, కాటు కుమార్, కృష్ణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల శిశువు మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



**గజ్వేల్ ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో నిర్వహించిన మల్లన్న జాతరకు వెళ్లిన రజక బీసీ కుటుంబంపై కొందరు నిర్వాహకులు దాడి చేసి రెండు నెలల శిశువు మృతికి కారణమయ్యారని ఆ దుండగులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని రజక సంఘం నాయకులు అన్నారు. సోమవారం రోజు ప్రజ్ఞాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీ సందర్భంగా రజక సంఘం యువకులు పెద్ద ఎత్తున పాల్గొని టెంట్ హౌస్ నర్సింలు,రాములు కనకరాజు, సాయిబాబు, ఉపేందర్, కరుణాకర్, దశరథ, దుర్గేశ, మాట్లాడుతూ బాధితురాలు చంద్రకళ కుటుంబ సభ్యులు మల్లన దర్శన కోసం వెళ్లగా వారిని ఆలయంలోకి అనుమతించలేదని అన్నారు. ఎందుకని కారణం అడిగితే వాగ్వివాదం జరిగి దాడికి దిగారని, దాడి సమయంలో చిన్నారిని కాలితో తన్నడంతో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిందని తెలిపారు. ఈ ఘటనలో కుమ్మెర గ్రామ పెద్దలు తుకారం రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి . కన్ని రెడ్డి, ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల అనుచరులని..? బాధితులు ఆరోపిస్తున్నట్లు చెప్పారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లగా తమ ఫిర్యాదును స్వీకరించలేదని ప్రత్యుత్తరంగా బాధితులపైనే కేసులు నమోదు చేయడం దారుణం ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా దుండగులపై అట్రాసిటీ కేసు ఫైల్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రజ్ఞాపూర్ గ్రామ రజక సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి మిత్రులు



**టేక్మాల్ ఫిబ్రవరి 23: సిరి న్యూస్** అకాల మరణం పొందిన తమ మిత్రుడి కుటుంబాన్ని ఆర్థికంగా తమకు తోచిన సహాయాన్ని అందించారు. స్నేహం చేస్తే అది సంతోషాలను మాత్రమే కాదు... కష్టాల్లో సైతం అండగా నిలుస్తామని తమ స్నేహం యొక్క గొప్పతనాన్ని చాటుకున్నారు. వారు అందించిన చిరు సహాయమే కావచ్చు... కానీ కష్టాల్లో స్నేహానికి మేం ఉన్నామని అందించే సహాయం గొప్పదని మరోమారు స్నేహానికి ఉన్న బంధవ్యాన్ని చాటుకున్నారు తోటి మిత్రలు. తమ మిత్రుడు ఆకాల మరణం చెందడంతో తోటి స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాదూలూర్ గ్రామానికి చెందిన 1988 పదో తరగతి బ్యాచ్ కు చెందిన నాయికోటి కిషన్ ఇటీవల అకాల మరణం పొందాడు. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు అందరూ కలిసి తమ వంతు సహాయంగా రూ.30 వేలను మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా అతని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కమ్మరి సిద్ధయ్య,యంఏ సలీం, సాయిలు, లింగన్న, భవాని, జగదీష్, రమేష్ తదితరులు ఉన్నారు

# వెలుగులోకి మరో భూ కుంభకోణం



**(పటాన్ చెరు, సిరి న్యూస్)** మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఉన్న జీ పీ ఆర్ వెంచర్లో భూ మోసం ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. అక్రమ పట్టేదార్ పాస్బుక్లు, డబుల్ రిజిస్ట్రేషన్లపై ప్లాట్ ఓనర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికిని బాధితుల కు న్యాయం చేయాలేరని పలువురు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్లాట్ ఓనర్లు సోమవారం నాడు ఇక్కడ కీలక సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్ లక్ష్మి నరసింహారెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో బాధితులు తమ ఆవేదనను వెల్లడించారు. ప్లాట్ చేసిన భూమికీ అక్రమంగా పట్టేదార్ పాస్బుక్లు జారీ చేయడం, అదే భూమిని మళ్లీ విక్రయించడం వంటి మోసపూరిత లావాదేవీలు జరిగాయని వారు ఆరోపించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ కు, సంగారెడ్డి ఆర్ డీ ఓ, పటాన్చెరు తహశీల్దార్ లకు ఇప్పటికే పిర్యాదు లు కూడా చేసినట్లు ప్లాట్ ఓనర్లు తెలిపారు. జిల్లా కోర్టు ఆదేశాల మేరకు సంబంధిత సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డుల్లో బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్లాట్ ఓనర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మునిపల్లిలో ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు

**మునిపల్లి, ఫిబ్రవరి 23 (సిరి న్యూస్):** మునిపల్లి మండల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ నెల 24న ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మహిళలకు సేవలు అందుబాటులో ఉంటాయి.గ్రాన్యూల్స్ సంస్థ ఆధ్వర్యంలో AIG హాస్పిటల్స్ వైద్య బృందం మొబైల్ మహిళా క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.రొమ్ము క్యాన్సర్ను తొలిదశలో గుర్తించేందుకు క్లినికల్ పరీక్షలు చేపడతారు.అవసరమైతే మామోగ్రఫీ పరీక్ష సౌకర్యం కూడా కల్పిస్తారు.18 సంవత్సరాలు దాటిన మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచించారు.ముందస్తు నమోదు కోసం 9347481430, 9063278362 నంబర్లను సంప్రదించవచ్చు.

# కొలువైన నూతన పాలకవర్గం



- ప్రజలకు జవాబుదారీగా ఉండాలి
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- ఫ్యామిలీ మెంబర్లుగా అందరం కలిసి మెలిసి పనిచేయాలి
- మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్
- అధికారులు కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలి
- వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్

**నర్సాపూర్ ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** నర్సాపూర్ మున్సిపాలిటీలో సోమవారం నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ల మొదటి పాలక వర్గ సమావేశం జరిగింది ఈ సమావేశంలో పట్టణంలో ఉన్న పారిశుద్ధ్యం, మంచి నీరు, వీధిదీపాలు మురికి కాలువలు వంటి ప్రధాన సమస్యలపై చర్చించారు అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలుపు తూ ప్రజలు మనపై నమ్మకంతో గెలిపించా రు పార్టీలలో ఎవరి సిద్ధాంతం ప్రకారం వారు పని చేస్తారని గెలిచిన తర్వాత ప్రజల ఆకాంక్ష మేరకు పనిచేయాలని ప్రజలకు జవాబుదారీగా ఉండాలని పార్టీలకు అతీతంగా కలిసి మెలిసి పని చేయాలని. వార్డుల సమస్యలను తెలుసుకొని చర్చించి సమస్య పరిష్కారం చేస్తేనే ప్రజలలో నమ్మకం పెరుగుతుందని ప్రతి వార్డులో తాగునీటి సమస్య విధి దీపాలు మురికి కాలువలు కాలనీ పరిశుభ్రత వంటి సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టాలని మున్సిపాలిటీలో ఉద్యోగుల సమస్య ఉందని దాన్ని పరిష్కారం దిశగా పాలకవర్గం చూడాలని కొన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినవి వాటికి తొందరగా టెండర్లు పిలిచి పనులు చేయించాలని అన్నారు ఎమ్మెల్యేగా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అందరికీ నా వంతు సహాయ సహకారం అందిస్తానని అన్నారు మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం పార్టీలు కాదు అందరం ఒక ఫ్యామిలీ మెంబర్స్ ఉండాలని నర్సాపూర్ అభివృద్ధికి అందరం కృషి చేయాలని ఏ సమస్య వచ్చిన సమావేశంలో చర్చించి సమస్య పరిష్కారం చేయాలని మనకు మహిళలకు మొదటగా ఆదర్శంగా ఉండేది ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డినే అని అన్నారు ఎమ్మెల్యే మాకు తెలియని విషయాలు చెప్పాలని నర్సాపూర్ అభివృద్ధికి అందరం కలిసి కృషి చేయాలని అన్నారు వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ అందరం కలిసి మెలిసి పని చేయాలని అధికారులు పనిని ఆలస్యం చేయకుండా వెంటనే సమస్య పరిష్కారం దిశగా ఉండాలని అవినీతి లేకుండా పాలన జరగాలని అన్నారు అందరి సహకారంతో నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్ చరణ్ రెడ్డి మరియు మున్సిపల్ అధికారులు కార్మికులు పాల్గొన్నారు..




# మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం



**గజ్వేల్ ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ గజ్వేల్ లో కుల సంఘాల భవనాలను ఏర్పాటు చేసినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన తెలిపారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని విశ్వ కర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు అన్ని పార్టీలకు సంబందించిన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ చందన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కెసిఆర్ సహకారంతో గజ్వేల్ పట్టణంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా అన్ని కుల సంఘాలు, ప్రజాసంఘాల కోసం ప్రత్యేక భవనాలు నిర్మించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న భవనాలకు నిధులు కేటాయించి నిర్మాణాల పూర్తికి సహకరించాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతు బరోసా పథకానికి తగినన్ని నిధులను విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న కుల సంఘాల భవనాలకు ప్రత్యేక నిధుల ద్వారా పనులు పూర్తిచేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మనుమయ సంఘం అధ్యక్షులు గడియారం వెంకటాచారి, కొక్కొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గడియారం వెంకటేష్ చారి, గడియారం స్వామి చారి, ప్రధాన కార్యదర్శి అరుణోజు లక్ష్మి నరసింహ్మాచారి, కోశాధికారి నాగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి అరుణోజు శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ పెంటా చారి, డాక్టర్ వాసవచారి, దత్తాత్రి చారి, యాదగిరి చారి, దశరదం చారి హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**తూప్రాన్ ఫిబ్రవరి 23 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధి లోని 10 వ వార్డులో సోమవారం రోజు ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ నిర్వహించి నా కాంగ్రెస్ నాయకులు వార్డ్ కౌన్సిలర్ 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు వార్డుకు 20 ఇండ్లు మంజూరు అయ్యాయని వార్డులో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేసి వారి కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పార్టీగా గుర్తింపు పొందిన పార్టీ 10 వ వార్డుకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే అండదండలు ఎప్పటికీ ఉంటాయని ప్రజలు ఇల్లు కట్టుకొని సుఖసంతోషాలతో ఉండాలని ప్రభుత్వ పథకాలు ఏవి వచ్చిన అర్హులకు కచ్చితంగా అందిస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ మునిరాతి లక్ష్మి రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ ఎల్లారెడ్డి కొండల్ రెడ్డి అమరేందర్ రెడ్డి వార్డ్ ఆఫీసర్ నరేష్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



**శివంపేట్ ఫిబ్రవరి 23 ( సిరి న్యూస్ )**శివంపేట మండల కేంద్రంలోని ఉసిరికపల్లి గ్రామపంచాయతీ కి చెందిన వడ్ల అశోక్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటి కల నెరవేర్చుకొని సుఖశాంతులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, పిఎసిఎస్ తాజా మాజీ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతారావు, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, పోతారం సర్పంచ్ మహేందర్, శేఖర్ గౌడ్ బిక్షపతి, కృష్ణ, లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలు




**కొల్చారం ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** కొల్చారం మండలం పరిధిలోని రంగంపేట లో సోమవారం నాడు రంగంపేట్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది.రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాధికారి గారు మాట్లాడుతూ సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌడిపల్లి డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ పుణ్యవతి మండల వ్యవసాయ అధికారి శ్వేత , ఏ ఈ ఓ లు రోజా, అంబికా మరియు రైతులు పాల్గొన్నారు.

# బీరంగూడ గుట్ట మహాశివరాత్రి జాతర విజయవంతం



**అమీన్ పూర్, ఫిబ్రవరి 23, (సిరిన్యూస్)** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి మహాశివరాత్రి జాతర మహోత్సవాలు ఈ ఏడాది అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఉత్సవాల నిర్వహణలో విశేషంగా సహకరించిన పోలీస్ మరియు జీహెచ్ఎంసీ అధికారులను ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. జాతర ముగింపు సందర్భంగ వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. జాతర సందర్భంగా లక్షలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా ఏర్పాట్లు సమర్ధవంతంగా చేపట్టిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్, శేరిలింగంపల్లి జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి, రామచంద్రపురం ఏసీపీ శ్రీనివాస్ కుమార్, అలాగే క్షేత్రస్థాయిలో బందోబస్తును సమన్వయం చేసిన అమీన్‌పూర్ సీఐ నరేష్‌ని చైర్మన్ ప్రత్యేకంగ సన్మానించి అభినందించారు. అదేవిధంగా పారిశుధ్యం మరియు మౌలిక సదుపాయాల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ గారికి స్వామివారి శేషవస్త్రం కప్పి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, మహాశివరాత్రి జాతరను క్రమశిక్షణతో, పండుగ వాతావరణంలో నిర్వహించడంలో పోలీస్ యంత్రాంగం మరియు జీహెచ్ఎంసీ అధికారుల కృషి అభినందనీయమని తెలిపారు. భక్తుల రద్దీని సమర్థవంతంగ నియంత్రించడంలో పోలీసు అధికారుల సమన్వయం కీలకంగ నిలిచిందని పేర్కొన్నారు. ఆలయ కమిటీ తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ స్వామివారి ఆశీస్సులు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మహేష్, శ్రీనివాస్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అధికారుల సమన్వయం మరియు ఆలయ కమిటీ పర్యవేక్షణలో ఈ ఏడాది జాతర ప్రశాంతంగా ముగియడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

■ **సహకరించిన పోలీస్, జీహెచ్ఎంసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్**

# చదువుకున్న పాఠశాల నుంచే అభివృద్ధికి శ్రీకారం




**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** రాజకీయాలు అంటే పదవులు కాదు బాధ్యతలు అనే సందేశాన్ని 13వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ యువ నేత మూడుచింతల నరేందర్ రెడ్డి కార్యాచరణలో నిరూపించారు. సోమవారం వాడు కౌన్సిలర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం తాను చదువుకున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోను సరస్వతి దేవాలయంగా భావించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఆదర్శంగా నిలిచారు. తన వార్డు పరిధిలోని ఈ పాఠశాలలో పాత వాటర్ ట్యాంక్ పూర్తిగా పగిలిపోవడంతో నీరంతా భవనం పై నుండి రోడ్డుపై పారుతున్న విషయాన్ని గమనించడంతోపాటు విద్యార్థులు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న విషయం తెలిసిన వెంటనే నరేందర్ రెడ్డి తన సొంత నిధులతో కొత్త వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసి పాఠశాలకు అందజేశారు. దీంతో చిన్నారుల దాహం తీరడంతో పాటు, పాఠశాల వాతావరణం మరింత సౌకర్యవంతంగా మారింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను చదువుకున్న ఈ పాఠశాల నాకు ఆలయం వంటిది. ఇక్కడి విద్యార్థుల అవసరాలు తీర్చడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ఈ పాఠశాల భవనంలో చదివిన చాలామంది ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. వార్డు అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆయన సేవా భావాన్ని ప్రశంసించారు. సమస్య తెలిసిన వెంటనే స్పందించి పరిష్కారం చూపడం నిజమైన ప్రజాప్రతినిధి లక్షణం అని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు, మాజీ సర్పంచ్ తులసి దాస్, మల్లేష్ యాదవ్, రాహుల్ యాదవ్, సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మేకల యాదగిరి, బాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగరీత్యా పదవీ విరమణ ప్రతి ఒక్కరికి అనివార్యం

**గజ్వేల్ ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్గా విధులు నిర్వహించిన స్వరూపరాణి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్న పూర్ణ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ స్వరూప రాణి 34 సంవత్సరాల పాటు వైద్య ఆరోగ్య శాఖలో నర్సింగ్ రంగంలో అంకితభావంతో సేవలందించిందని, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2గా పదోన్నతి పొంది పలు ఆసుపత్రుల్లో తన కర్తవ్యాన్ని సమర్థంగా నిర్వర్తించారని తెలిపారు. ఆమె పదవీ విరమణ భాధాకరమైనప్పటికీ, ఉద్యోగరీత్యా పదవీ విరమణ అనివార్యమని పేర్కొన్నారు. స్వరూపరాణి సేవాభావం, క్రమశిక్షణ, రోగుల పట్ల చూపిన మానవతా దృకృథం ఇతర సిబ్బందికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆసుపత్రి సిబ్బంది. సహచరులు ఆమెను శాలువా కప్పి సత్కరించి, స్మారక చిహ్నం అందజేశారు. పదవీ విరమణ అనంతరం స్వరూప రాణి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు. ఆసుపత్రి ఆర్ఎంఓ రాము, శ్రీధర్, ప్రణిత, డాక్టర్ సాయి కిరణ్, అసిస్టెంట్ డైరెక్టర్ జయ శ్రీ డాక్టర్ త్రివేణి లతో పాటు ఆసుపత్రి సిబ్బంది, వివిధ విభాగాల వైద్య సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# యువతను క్రీడల్లో ప్రోత్సహించాలి



**గుమ్మడిదల, ఫిబ్రవరి 23 (సిరి న్యూస్):** గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడ మైదానంలో వాలీబాల్ క్రీడను రాత్రి సమయంలో ఆడే విధంగా ఫ్లడ్ లైట్స్ ను ఆదివారం రాత్రి సిజిఆర్ సంస్థ బహుకరించి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలోని యువకులు క్రీడలలో చక్కటి ప్రతిభను కనబరిచి జాతీయ సాయిలో ప్రతిభను నిరూపించాలన్న ఉద్దేశంతో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడమే సిజిఆర్ లక్ష్యం అని ఆ సంస్థ తెలిపింది. అనంతారం గ్రామానికి చెందిన యువకులు గ్రామంలో క్రీడలను ప్రోత్సహించాలని పాఠశాల ఆవరణంలో ఫ్లడ్ లైట్స్ ను ఏర్పాటు చేయాలని సిజిఆర్ సంస్థను కోరినట్లు గ్రామ యువకులు తెలిపారు. యువకుల కోరిక మేరకు పాఠశాల క్రీడా మైదానంలో సిజిఆర్ సంస్థ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో ఫ్లడ్ లైట్స్ ను ఏర్పాటు చేశారు.

**యువతను క్రీడల్లో ప్రోత్సహించాలి**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు సరైన వసతులు కల్పించడం అత్యంత అవసరమని, రాత్రి వేళల్లో కూడా ఆడుకునేందుకు ఈ ఫ్లడ్ లైట్స్ ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా యువత ఆరోగ్యవంతంగా ఉండడమే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. సర్పంచ్ కొమ్ము శ్రీను మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాలీబాల్ గ్రౌండ్ ఫ్లడ్ లైట్స్ వల్ల గ్రామ యువతలో మరింత ఉత్సాహం పెరిగి క్రీడా రంగంలో కొత్త విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, గోపాల్, సాయి రెడ్డి, భాస్కర్ గౌడ్, మహేష్ యాదవ్, లక్ష్మణ్, రమణ, భాస్కర్, యాదగిరి, నర్సింగారావు, ప్రవీణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# తన్నే కాళ్ళకు సంకెళ్లు పడాల్సిందే



**గజ్వేల్ ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో కుల వివక్ష చూపుతూ ఆలయానికి వెళ్ళిన వారిపై దాడి చేసి రెండు నెలల చిన్నారిని కాలితో తొక్కి హత్య చేసిన సర్పంచ్, అగ్రనాయకులపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, జిల్లా నాయకులు కొల్లూరి మైసయ్యతో కలిసి గజ్వేల్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మిట్ లో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న జాతర సందర్భంగా వెనుకబడిన వర్గానికి చెందిన కుటుంబాన్ని దేవాలయంలోకి ప్రవేశించనివ్వకుండా అడ్డుకోవడం, వారిపై కుల పరంగా దాడి జరగడం, ఆ హింసలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని, ఈ చర్యను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలని కోరారు. చాకలి చంద్రకళ కుటుంబం దర్శనం కోసం ఆలయానికి వెళ్లగా ప్రవేశ ద్వారం వద్ద వారిని అడ్డుకొని, కుల దూషణలు చేస్తూ దాడి చేయడం క్షమించరాని నేరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పసికందు తీవ్రంగా గాయపడి తరువాత మరణించడం మన సమాజానికి మాయని మచ్చని. తన్నే కాళ్ళకు సంకెళ్లు పడాల్సిందే-చంపిన చేతులకు శిక్ష పడాల్సిందే.! అని స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక క్రిమినల్ ఘటన మాత్రమే కాదు. భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన సమానత్వం, గౌరవం, ఆరాధనా స్వేచ్ఛ మానవ హక్కులపై జరిగిన తీవ్రమైన దాడి గనుక నింధితులపై చట్టపరమైన చర్యతీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజలు ఆదరించి తమపై బాధ్యత పెంచారు



- పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**గుమ్మడిదల, ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)**: గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ గా చిన్న పాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ గా చిమ్ముల సంధ్యగోవర్ధన్ రెడ్డి సోమవారం ఘనంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. మున్సిపాలిటీ పరిధిలోని మండల అభివృద్ధి కార్యాలయం నూతన మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్ చెరువు నియోజకవర్గ శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరై వారిని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన కౌన్సిలర్ లు పద్మ వెంకట్రాంరెడ్డి, అభిషేట్టి రాజశేఖర్, గోకర నిర్మల వేణుగోపాల్, మురళి, తుపాకుల రాధిక రాజు, కిషన్, సంజీవ రెడ్డి, సోనీ శేఖర్ రెడ్డి, గౌసియా హుస్సేన్, మాధవి సత్యనారాయణ, మూడు చింతల నరేందర్ రెడ్డి, కె. రమేష్, ప్రమీల సంజీవ రెడ్డి, సద్ది జైపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, రాజిరెడ్డి, వరలక్ష్మి, విజయలక్ష్మి, చక్రపాణి, స్వప్న కుమార్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ దశరథ పాల్గొన్నారు.

**ప్రజలు ఆదరించి తమపై బాధ్యత పెంచారు**

**ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి**

ప్రజలు ఆదరించి తమపై బాధ్యత పెంచారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గుమ్మడిదల మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందంజలోకి తీసుకపోవాలని పటాన్ చెరువు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నూతన కౌన్సిలర్లకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులను సమకూర్చి మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం 15 కోట్ల రూపాయల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే అభివృద్ధి పనులకు ప్రణాళిక ప్రకారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ఐదు సంవత్సరాల పాటు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని నూతన పాలక వర్గానికి సూచించారు.

**ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది**

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేసే అవకాశం అది కొద్ది మందికి లభిస్తుందని ప్రజలు అందించిన ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేయాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు.

**అధికారిక బాధ్యతల స్వీకారం**

నూతన చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ దశరథ అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు తెలియజేసి, రిజిస్టర్లో సంతకాలు చేయించి బాధ్యతలు అప్పగించారు. కొత్త పాలకవర్గం ఐదేళ్ల పాటు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయనుంది.




# పెళ్లి రోజు సందర్భంగా విద్యార్థులకు వాటర్ బాటిల్ పంపిణీ చేసిన కొత్త జంట



**జిన్నారం, ఫిబ్రవరి 23, (సిరి న్యూస్):** తమ పెళ్లి రోజు సందర్భంగా ఒక కొత్త జంట పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. పటాన్ చెరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సాంకేతిక నిపుణులు గా పని చేస్తున్న సాయి కిరణ్ మోహన్, సాయి ప్రసన్న దంపతులు ఈ రోజు తమ పెళ్లి రోజు సందర్భంగా జిన్నారం మండల పరిధి లోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని దాదాపు వంద మంది విద్యార్థుల కు మంచి నీళ్ల బాటిల్స్ పంపిణీ చేశారు. నిరుపేద విద్యార్థుల కు ఎంతో కొంత సహాయం చేసినట్లు భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. అతని తండ్రి మొగిలి మాల కూడా ఇదే పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు గా పని చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జి హెడ్ మాస్టర్ భాస్కర్ గౌడ్. ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో

# పెరుగుతున్న దోమల బెడద




**గజ్వేల్ ఫిబ్రవరి 23 (సిరి న్యూస్)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో గత కొన్ని రోజులుగా దోమల బెడద విపరీతంగా పెరిగిపోయింది. దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దోమల దాడితో నిద్రలేక అవస్థలు పడుతున్నామని, పగటిపూట కూడా దోమల వల్ల కనీసం ఇంట్లో కూర్చోలేని పరిస్థితి నెలకొందని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలువురు చిన్న పిల్లలు విష జ్వరాల బారిన పడుతున్నారని, డ్రైనేజీ కాల్వల్లో నీరు నిలిచిపోవడం, పిచ్చి మొక్కలు పెరగడం వల్ల దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయని, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కమిషనర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆటోనమస్ హోదా జిల్లాకే గర్వకారణం

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి హోదాతో విద్యాభివృద్ధికి మైలురాయి
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్




**మెదక్ ఫిబ్రవరి 23(సిరిన్యూస్)** మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నుంచి స్వయంప్రతిపత్తి (ఆటోనమస్) హోదా మంజూరుకావడం పట్ల జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ గారి నాయకత్వంలో కళాశాల అధ్యాపక బృందం అదనపు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ స్వయంప్రతిపత్తి హోదా సాధించడం జిల్లాలో ఉన్నత విద్యాభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. యూజీసీ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా కళాశాల విద్యా నాణ్యత, పరిశోధన రంగాల్లో సాధించిన పురోగతికి ఈ హోదా నిదర్శనమని పేర్కొన్నారు. ఆటోనమస్ హోదా ద్వారా విద్యార్థులకు కాలానుగుణంగా పాఠ్యాంశాల రూపకల్పన, నూతన కోర్సుల ప్రవేశం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాల్లో కళాశాలకు మరింత స్వేచ్ఛ లభిస్తుందని తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధన అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాల అధ్యాపక బృందం నిరంతరం చేసిన కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ శరత్ రెడ్డి, సిఎస్ఆర్ ఫండ్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగేందర్ రావు, గణిత శాస్త్ర విభాగాధిపతి పి. వెంకటేశ్వర్లు సహా అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**జిన్నారం ఫిబ్రవరి 23( సిరి న్యూస్)** గడ్డపోతారం మున్సిపాలిటీ ఖాజీపల్లిలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామివారి 18వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల మమత నవీన్, గండి స్వప్న కుమార్ యాదవ్, అర్కాల్ సంధ్య సురేష్, నాయకులు మురళి యాదవ్, సమీర్, గణేష్, వరుణ్, బాలు, మహేష్, అశోక్, మాజీ వార్డు మెంబెర్ కురుమ కృష్ణ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ లో గీతం విద్యార్థికి మూడు బంగారు పతకాలు




**పటాన్ చెరు, ఫిబ్రవరి 23, (సిరి న్యూస్)** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని బీ.ఆర్క్.చదువుతున్న తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు తెలంగాణ ముఖ్యమంత్రి కప్ 2025-26 పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటి మూడు బంగారు పతకాలను గెలుచుకుంది. సీఎం కప్ రెండో ఎడిషన్ తుది దశ పోటీలను ఫిబ్రవరి 20-21 తేదీలలో హైదరాబాదులోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించారు. పికిల్ బాల్ ఉమెన్స్ సింగిల్స్, ఉమెన్స్ డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్ పోటీలలో ఆశ్రిత నెగ్గి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంటును తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జనవరి 8 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఈ ఛాంపియన్ షిప్ లో హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బిలియర్డ్స్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, పికిల్ బాల్ వంటి పోటీలను బహుళస్థాయి ఫార్మాట్ లో జరుపు తున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రారంభమై, తరువాత మండల, పట్టణ స్థానిక సంస్థల రౌండ్లను నిర్వహించారు. చివరిగా హైదరాబాదులో రాష్ట్ర స్థాయి ఫైనల్స్ నిర్వహిస్తున్నారు. ఆశ్రిత రాజు సాధించిన అద్భుతమైన విజయానికి గీతం నాయకత్వం అభినందనలు తెలియజేసింది. గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు ఆమె అంకిత భావం, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారు. భవిష్యత్తు పోటీలలో కూడా గొప్ప మైలు రాళ్ల కోసం కృషిచేయాలంటూ ఆమెను ప్రోత్సహించారు. గీతం కమ్యూనిటీ ఈ విజయం పట్ల అపారమైన గర్వాన్ని వ్యక్తం చేసింది. ఇటువంటి విజయాలు విద్యా నైపుణ్యంతో పాటు క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో విశ్వ విద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయని పేర్కొంది.

- పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటిన బీ.ఆర్క్. విద్యార్థిని ఆశ్రిత రాజు




# గ్రామాభివృద్ధికి వార్డ్ సభ్యుల సహకారం తప్పనిసరి

**రాయికోడ్, ఫిబ్రవరి 23(సిరిన్యూస్):** గ్రామపంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా అమలవ్వాలంటే సభ్యులు చట్టబద్ధ విధానాలతో, బాధ్యతాయుతంగా ముందుకు రావాలని రాయికోడ్ ఎంపిడిఓ ఎం.ఎం షరీఫ్ సూచించారు.మండల కేంద్రమైన రాయికోడ్ మోడల్ స్కూల్ లో వార్డ్ సబ్యలకు సోమవారం రెండో విడుత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, పరిశుభ్రమైన వాతావరణం, శుద్ధ తాగునీరు వంటి మౌలిక అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రామంలో చేపట్టే ప్రతి పనికి పంచాయతీ తీర్మానం తప్పనిసరి అని స్పష్టం చేశారు. సాధారణ సమావేశంలో కనీసం మూడో వంతు సభ్యుల సమ్మతితోనే నిర్ణయాలు తీసుకోవాలని, అత్యవసర సమావేశాల్లో 50 శాతం హాజరుతో తీర్మానాలు చేయవచ్చని వివరించారు. ప్రజల భాగస్వామ్యమే బలం ఉపాధి అవకాశాల పెంపు, స్వయం ఉపాధి పథకాల అమలు, మహిళా సంఘాల బలోపేతం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమని పేర్కొన్నారు. అర్హులకు ఆహార భద్రత పథకాలు సక్రమంగా అందేలా పర్యవేక్షణ అవసరమన్నారు. పరిశుభ్రత-ఆరోగ్య రక్షణ గ్రామాల్లో చెత్త నిర్వహణ, కాలువల శుభ్రత, దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటికి శుద్ధ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యాభివృద్ధి పై దృష్టి పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యార్థుల హాజరు పెంపు, డ్రాప్అవుట్ల నియంత్రణపై సభ్యులు చొరవ చూపాలని సూచించారు. శిక్షణాధికారులు ధనరాజ్, శ్రీను మాట్లాడుతూ పరిపాలన, నిధుల వినియోగం, అభివృద్ధి ప్రణాళికలపై



సభ్యులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పారదర్శకతతో పనిచేస్తేనే గ్రామాలు అన్ని రంగాల్లో పురోగమిస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది రామకృష్ణ, శ్యామ్ , పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం



**జిన్నారం ఫిబ్రవరి 23(సిరి న్యూస్)** జిన్నారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పురపాలక సంఘం తొలి పాలకవర్గ సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మండల పరిషత్ గా ఉన్న జిన్నారం నేడు మున్సిపల్ గా మారడం జరిగిందని.. ఇందుకు అనుగుణంగా ప్రతి వార్డు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 15 కోట్ల రూపాయల చొప్పున నిధులు సిద్ధంగా ఉన్నాయని.. అతి త్వరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు మాట్లాడాలని.. తదనంతరం ప్రజాసేవ లక్ష్యంగా పనిచేయాలని ప్రజాప్రతితులకు సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ.. మున్సిపాలిటీని అభివృద్ధికి ప్రత్యేకగా తీర్చిదిద్దాలని విన్నవించారు. అభివృద్ధి పనులు..సమస్యల పరిష్కార



అంశంలో తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిన్నారం మున్సిపల్ చైర్మన్ నక్కిర్తి జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట. ఫిబ్రవరి 23. (సిరిన్యూస్)** సదాశివపేటలోని శాస్త్రి రోడ్లో సోహెల్ మదీనా బ్యాంగిల్స్ స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైనదని, అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, లతీఫ్, కామెల్, కళింపటేల్, వాజిద్, మోటు, నాయక్ పైల్వాన్, రోషన్ పటేల్, కుద్దూస్, కలీం బాబా ,నాగుల విజయ్ కుమార్, డాకురి అశోక్ గౌడ్, తులసి, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతి లా కాలేజీలో ఘనంగా స్నాతకోత్సవం




**పటాన్ చెరు, ఫిబ్రవరి 23, (సిరి న్యూస్) :** పటాన్చెరు నియోజకవర్గ పరిధి లోని విశ్వభారతి కాలేజ్ ఆఫ్ లా ప్రాంగణంలో గ్రాడ్యుయేషన్ సెరిమనీ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ..న్యాయవాద వృత్తిలో నైతిక విలువలు ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ వేడుకలో వెన్నెలకు న్యాయశాస్త్ర పట్టాను ప్రొఫెసర్ విజయలక్ష్మీ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భవాని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను ఆదుకోండి



**గుమ్మడిదల ఫిబ్రవరి 23 (సిరి న్యూస్) :** మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి గుమ్మడిదల మండలానికి చెందిన రైతులు విజ్ఞప్తి చేశారు. సొసైటీ ల ద్వారా మొక్కజొన్న పంటను విక్రయించి రెండు నెలలు గడిచినా ఇప్పటివరకు తమ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుమ్మడిదల సొసైటీ మాజీ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలను సాగు చేసి వచ్చిన ధాన్యాన్ని విక్రయించి రెండు నెలలు అవుతున్న డబ్బుల చెల్లింపులు అందక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారనీ ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గుమ్మడిదలకు వచ్చిన సందర్భంగా ఈ విషయంపై ఆయన దృష్టికి తీసుకుపోయారు. రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయమై ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయి తమ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపినట్లు వారు.

# కౌన్సిలర్ మాణెమ్మను సన్మానించిన మాజీ మంత్రి హరీష్ రావు



**సదాశివపేట. ఫిబ్రవరి 23. (సిరి న్యూస్)** సదాశివపేట పట్టణంలోని 6వ వార్డు నూతన కౌన్సిలర్ గా నాగుల మాణెమ్మ ఎన్నికైన సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలిసి వెళ్లి మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కౌన్సిలర్ ఎన్నికైన నాగుల మాణెమ్మ కు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే రెండేళ్లలో మన బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధికి కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్, దూరొజి నాగరాజు, చంద్రకాంత్, బోయినీ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.